తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
23 జూన్ 2026
పేజీలు : 8



## భద్రత, ట్రాఫిక్, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : భట్టి

### ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 22 (జనంసాక్షి)** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో జూన్ 30న నిర్వహించనున్న సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల అధికారులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు.అనంతరం జగనాధపురం ప్రాధమిక ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత చేరువ చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయడం ప్రతి శాఖ బాధ్యత అని అన్నారు. సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, మిగతా 2లో

### భువనగిరి కోటకు పూర్వ వైభవం ఉట్టిపడేలా

# తీర్చిదిద్దుతాం

**స్వదేశీ దర్శన్ స్కీం 2.0 ద్వారా 56.81 కోట్లతో కోట అభివృద్ధి**

**భువనగిరి కోటను ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం**

**అక్టోబర్ నాటికి పనులు పూర్తి కావాలి:మంత్రి జూపల్లి కృష్ణారావు**



వార్తా లోపలి పేజీలో



## కోదాడలో ఘనంగా జీవి హాస్పిటల్ ప్రారంభం

### రిబ్బన్ కట్ చేసిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కోదాడ,( జనం సాక్షి)**
కోదాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జీవి హాస్పిటల్ ను ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి సోమవారం ఘనంగా ప్రారంభించారు ఎమ్మెల్యేకు యాజమాన్యం, వైద్య సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గ ప్రజలకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు జీవి హాస్పిటల్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఆసుపత్రి యాజమాన్యం లాభాపేక్షతోనే కాకుండా, పేద, మరియు మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైనచికిత్స అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం తరఫున నియోజకవర్గంలో వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నామని, ప్రైవేటు ఆసుపత్రులు కూడా సామాజిక బాధ్యతతో సేవలు అందించాలని కోరారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి జీవి హాస్పిటల్ యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్యే చేతుల మీదుగా హాస్పిటల్ప్రారంభం కావడం సంతోషంగా ఉందని,సరికొత్త వైద్య సదుపాయాలతో రోగులకునమ్మకమైన సేవలు అందిస్తామని హాస్పిటల్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గోపతి వర్మ, వైద్యులు జాస్తి సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ కుసుమ బాబు రేస్ కాలేజ్ చైర్మన్ బాణాల వసంత రెడ్డి,వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ బంది బోటు స్వప్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భువనగిరి కోట చారిత్రాత్మక అద్భుతం

- ○రాష్ట్రంలోనే భువనగిరి కోటకు మొదటి రోప్ వే
- ○పర్యాటక రంగం అభివృద్ధితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ○మంత్రి జూపల్లికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 21 (జనంసాక్షి)** భువనగిరి కోట చారిత్రాత్మక అద్భుతమని, రాష్ట్రంలోనే భువనగిరి కోటకు మొదటి రోప్ వే ఏర్పాటు జరుగుతుందని, పర్యాటక రంగం అభివృద్ధితో ఈ ప్రాంత వాసులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి కోట రోప్ వే పనులను పరిశీలించేందుకు విచ్చేసిన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి కోటకు ఏర్పాటు చేసే రోప్ వే మూడు లైన్లు పైకి, కిందకి ఏర్పాటు చేస్తున్నారని ఒకేసారి గంటకు 250 మందికి పైగా కోటపైకి చేరుకోవచ్చని అన్నారు. భువనగిరి కోట రాజవంశీయులనాటి నుండి ఉన్న సాంప్రదాయాన్ని కాపాడుతూ రోప్ వే పనులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గత పది నెలలు క్రింద ల్యాండ్ అక్విటేషన్ పూర్తి చేశామని మంత్రి తెలియజేసిన అక్టోబర్ 2 నాటికి పనులను పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు, ఆర్డీవో కృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్థానిక వ్యాపారులకు గండికొడుతున్న అక్రమ హోల్‌సేల్ వ్యాపారాలు

### బయటి రాష్ట్రాల వ్యాపారుల అక్రమ దందాతో స్థానికులకు భారీ నష్టం

### దో నెంబర్ మాల్ అమ్మకాలు




**నల్లగొండ ప్రతినిధి,జూన్ 22,(జనం సాక్షి):**నల్లగొండ జిల్లా కేంద్రం వేదికగా సాగుతున్న ఓ రహస్య వ్యాపార సామ్రాజ్యం స్థానిక వాణిజ్య రంగాన్ని అతలా కుతలం చేస్తోంది.బతుకుతెరువు కోసం రాజస్థాన్ నుంచి వలస వచ్చిన కొందరు మార్వాడీ వ్యాపారస్తులు..సుంద మార్కెటింగ్ హోల్ సేల్' మిగతా 10లో

# రైతు మేళా, ముఖ్యమంత్రి సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలి:కలెక్టర్ దివాకర్ టీఎస్

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 22(జనంసాక్షి)**

జూన్ 28, 29 తేదీలలో నిర్వహించే రైతు మేళా, జూన్ 30న మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొనే సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి కలెక్టర్, చింతకాని మండలంలోని సభా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూముఖ్యమంత్రి కార్యక్రమం కోసం భారీ స్థాయిలో సిబ్బందిని వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్, చింతకాని తహసీల్దార్‌లు సభా స్థలాన్ని పూర్తిస్థాయిలో క్లియర్ చేసి సిద్ధం చేయాలని ఆదేశించారు. సభ నిర్వహణ కోసం మొత్తం 25 ఎకరాల స్థలాన్ని సిద్ధం చేయాలని, అందులో 20 ఎకరాలను బహిరంగ సభకు, 5 ఎకరాలను ప్రదర్శన స్టాల్స్ కోసం కేటాయించాలని సూచించారు. అదనంగా వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని గుర్తించి ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.జూన్ 28, 29 తేదీలలో రైతు మేళా, జూన్ 30న ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించనున్నందున అందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సుమారు 150 స్టాల్స్ ఏర్పాటు చేయాలని, రైతులతో చర్చించి వాటి స్థలాన్ని ఖరారు చేయాలని తెలిపారు. వేదికను ఏర్పాటు చేసి సమావేశ లేఅవుట్ రూపొందించాలని ఆదేశించారు.సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలకు సంబంధించి ప్రత్యేక రూట్ మ్యాప్‌లు సిద్ధం చేయాలని, రెండు ప్రాంతాలకు వేర్వేరుగా ట్రాఫిక్ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి కార్యక్రమం రోజు సరైన పార్కింగ్, కార్యక్రమ అనంతరం సక్రమంగా తిరిగి పంపించడం వరకు లైజన్ అధికారులు బాధ్యత వహించాలని తెలిపారు. మూడు రోజుల కార్యక్రమాలకు ఆహారం, త్రాగునీటి ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. స్టాల్ సిబ్బంది, శిక్షణ సిబ్బంది, విధుల్లో ఉండే ఉద్యోగులకు ప్రత్యేక ఆహార కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యక్రమం రోజున





బస్సుల సమయాలను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమం ప్రారంభం, ముగింపు సమయంలో నాణ్యమైన ప్యాకెట్ భోజనం అందించాలని తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ భూమి లెవెలింగ్, అవసరమైన బ్యారికేడింగ్ పనులు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయంతో సమన్వయం చేసుకొని ఈవెంట్ మేనేజ్‌మెంట్ బృందాన్ని ఖరారు చేయాలని, ఎల్ఈడీ స్క్రీన్లు, సౌండ్ సిస్టమ్‌లు ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, సభా ప్రాంగణంలో ప్రతి 250 మందికి ఒక బాధ్యుడిని నియమించి నీటి పంపిణీ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. స్టాల్స్, ప్రదర్శన ప్రాంతాల వద్ద కూడా త్రాగునీటి సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ప్రతి వ్యయాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలని, అన్ని ఖర్చులు ఆడిట్‌కు లోబడి ఉంటాయని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యక్రమం ముగిసిన అనంతరం ప్రైవేట్ స్థలాలను పూర్తిగా శుభ్రపరిచి యథాతథ స్థితిలో తిరిగి అప్పగించాలని ఆదేశించారు. వేదిక నిర్వహణకు ఆర్డీవోను ఇన్‌చార్జిగా నియమించి పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రాలు పంపించాలని, డీఆర్ఓ జిల్లా స్థాయి ప్రోటోకాల్ ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.

అగ్నిమాపక శాఖ అన్ని భద్రతా అంశాలను పరిశీలించాలని, సమాచార పౌర సంబంధాల శాఖ ఆడియో, వీడియో ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని సూచించారు. వేదికపై అతిథులకు అల్పాహారం, భోజన ఏర్పాట్ల కోసం ప్రత్యేక ప్రోటోకాల్ బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు.అవసరమైన డ్యూటీ పాసులు, వాహన పాసులు సిద్ధం చేసి, ఏ పాస్‌కు ఎక్కడి వరకు ప్రవేశం ఉంటుందో స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించారు. అవసరానికి 10 శాతం అదనపు పాసులు ముద్రించి సిద్ధంగా ఉంచాలని, కార్యక్రమానికి 48 గంటల ముందు తుది జాబితాను ఖరారు చేసి పోలీసు శాఖకు అందించాలని సూచించారు.

విద్యుత్ శాఖ ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, అవసరమైన బ్యాకప్ ఏర్పాట్లు కల్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు తమ సిబ్బందిని పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమానికి వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు.నగర పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ× గుర్తించిన స్థలాన్ని పూర్తి స్థాయిలో లెవెలింగ్ చేయాలని, పార్కింగ్ ప్రాంతాలకు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు.

ముఖ్యమంత్రి హెలికాప్టర్‌తో పాటు మంత్రులు కూడా హెలికాప్టర్ల ద్వారా వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రెండు వేర్వేరు హెలిప్యాడ్ ప్రదేశాలను గుర్తించాలని, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సభా ప్రాంగణానికి వెళ్లే అన్ని రహదారులను పరిశీలించి అవసరమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన చోట్ల విద్యుత్ స్తంభాల తొలగింపు, చెట్ల తొలగింపు పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. వేదిక సిబ్బంది, బ్యాక్ స్టేజ్ సిబ్బంది విధుల జాబితాలను ప్రత్యేకంగా సిద్ధం చేసి ముందుగానే పోలీసు శాఖకు అందించాలని కమిషనర్ సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రత, ట్రాఫిక్, సౌకర్యాలపై

# ప్రత్యేక దృష్టి పెట్టాలి : భట్టి



ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని సభా ప్రాంగణం వద్ద మరియు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ప్రజల రాకపోకలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎండి వరుణ్ రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబర్తి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీల్లో టీనా కు ద్వితీయ బహుమతి

**వలిగొండ, జున్ 22 (జనంసాక్షి)**



వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన చెస్ క్రీడాకారిణి బి.టీనా ద్వితీయ బహుమతి గెలుపొందింది.మేకల అభినవ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా చెస్ అసోసియేషన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థ ఆధ్వ ర్యంలో నల్గొండ ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి నల్గొండ జిల్లా చెస్ పోటీలలో అండర్ – 17 విభాగంలో బి. టీనా పాల్గొని 5 రౌండ్ల లో వరుసగా విజయం సాధించి ఫైనల్లో ద్వితీయ బహుమతిని గెలిచి నల్గొండ జిల్లా పోలీస్ అధికారి శరత్ చంద్ర పవార్ , చెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా మెమెంటో, ప్రశంసాపత్రం అందుకుంది.

# భువనగిరి కోటకు పూర్వ వైభవం ఉట్టిపడేలా తీర్చిదిద్దుతాం

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 22 (జనంసాక్షి)**

భువనగిరి కోటకు పూర్వ వైభవం ఉట్టిపడేలా తీర్చిదిద్దుతామని, స్వదేశీ దర్శన్ స్కీం 2.0 ద్వారా 56.81 కోట్లతో ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా కోట అభివృద్ధి చేస్తున్నామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం భువనగిరి కోట పర్యాటక అభివృద్ధి పనులైన రోప్ వే, హోటల్ నిర్మాణం, పార్కింగ్, రెస్ట్ రూమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, రాక్ గార్డెన్ కు విద్యుత్ దీపాలంకరణ, కొండపైన కోట పునరుద్ధరణ, వాటర్ బాడీస్ బ్యూటిఫికేషన్, కెఫటేరియా, కోట చరిత్రను తెలియజేసే ఇంటర్ప్రిటేషన్ సెంటర్, మెట్ల పునర్నిర్మాణం, ఎంట్రన్స్ ప్లాజా, టికెట్ కౌంటర్, వెయిటింగ్ లాంచ్, రెస్టారెంట్ మౌలిక సదుపాయాలపై అధికారులు, కాంట్రాక్టర్లతో సుదీర్ఘంగా చర్చించి పనుల్లో తీవ్ర జాప్యం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసి అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. గత పాలకులు పర్యాటక రంగాన్ని నిర్లక్ష్యం



చేశారని కనీస వసతులు కూడా కల్పించలేదన్నారు. తెలంగాణను దేశంలో అత్యంత ప్రాధాన్య పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని, పర్యాటకం ద్వారా సంపద సృష్టిస్తామ,ని ఉద్యోగ, ఉపాధి కల్పన లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు, 2047 నాటికి తెలంగాణను అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక, వారసత్వ, సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. యాదాద్రి, భువనగిరి కోట, కొలనుపాకలను అనుసంధానిస్తూ సమగ్ర ఆధ్యాత్మి,క వారసత్వ, పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. తెలంగాణలోనే కాకుండా భారతదేశంలో మొత్తంలో అత్యంత విశిష్టమైన బౌద్ధ వారసత్వ క్షేత్రాల పరిరక్షణ పునరుద్ధరణకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దేశ విదేశీ పర్యాటకుల కోసం అన్ని రకాల వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్వదేశీ దర్శన్ స్కీం 2.0 క్రింద 56.81 కోట్ల అంచనా వ్యయంతో భువనగిరి కోటను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి కోటను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పర్యాటకుల సౌకర్యం కోసం ఏర్పాటు చేస్తున్న రోప్ వే పనులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలి అన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, కలెక్టర్ అనురాగ్ జయంతి, పురావస్తు శాఖ డైరెక్టర్ డాక్టర్ అర్జున్ రావు, ఆర్డీవో కృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండల ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఉద్యోగాల భర్తీ-దరఖాస్తుల ఆహ్వానం

**గుర్రంపోడు, జూన్ 22, (జనంసాక్షి):**



గుర్రంపోడు మండల పరిధిలో నూతనంగా మంజూరైన ప్రీ-ప్రైమరీ తరగతుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలయింది. పాఠశాలల్లో ఆయా, ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను తాత్కాలిక పద్ధతిలో నియామకం చేపట్టేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి నోముల యాదగిరి ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించారు. మండలంలోని నడికూడ, కొప్పోలు, తానేదారిపల్లి, కాల్వపల్లి గ్రామాల్లో కొత్తగా ప్రారంభం కానున్న ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఈ నియామకాలు జరగనున్నాయి. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా సదరు గ్రామానికి చెందిన స్థానికులై ఉండాలని స్పష్టం చేశారు. అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల లోపు ఉండాలని,పోస్టుల వారీగా విద్యా అర్హతలు ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకునే వారు కనీసం ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు దరఖాస్తు చేసే అభ్యర్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉండాలని ఎంఈఓ యాదగిరి తెలిపారు. ఈ పోస్టులపై ఆసక్తి, నిర్ణీత అర్హతలు కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలు, స్థానికత ఆధారాలతో కూడిన దరఖాస్తులను ఈ నెల 26వ తేదీ సాయంత్రం లోపు గుర్రంపోడు మండల విద్యా వనరుల కేంద్రంలో స్వయంగా అందజేయాలని కోరారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబోమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ గౌరవ వేతనం విరాళం

**భూదాన్ పోచంపల్లి, జూన్ 22 (జనంసాక్షి):**

మండలంలోని ఇంద్రియాల గ్రామ సర్పంచ్ దీరావత్ వెంకటేష్ నాయక్ గ్రామాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి కూడా కృషి చేస్తూ ఆదర్శంగా నిలిచారు. తాను సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత అందుకున్న గౌరవ వేతనం రూ.32,500 చెక్కును స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాల అభివృద్ధి కోసం సోమవారం ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. సర్పంచ్ వెంకటేష్ నాయక్ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ రెవెల్లి అశోక్, మాజీ ఎంపీటీసీ ఎదునోజు రాము, మొగిలిపాక గోపాల్, కుమ్మరి బుచ్చిబాబు, వార్డు సభ్యులు, పెద్దిరెడ్డి యాదగిరి, సై జంగయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట (జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 24న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు, శనగల యాదగిరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ కంటి హాస్పిటల్, సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు,అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఈ నెల 23 నుండి 30 వరకు

## రైతు వేదికలో విత్తనమేళా

### ఏవో ఋషేంద్రమణి

**జనంసాక్షి, మిర్యాలగూడ :**



ఈ నెల 23 నుండి 30 వరకు మిర్యాలగూడ రైతు వేదికలో విత్తన మేళా నిర్వహించబడుతుందని మండల వ్యవసాయాధికారి ఈఎం.ఋష్యేంద్రమణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.విత్తన మేళాలో వ్యవసాయ అవసరాల కోసం విత్తనాలు, ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రభుత్వం సిఫారసు చేసిన 8 సన్న రకాల వరి విత్తనాలు,పప్పు దినుసుల విత్తనాలు,నూనె గింజల విత్తనాలు,కూరగాయల విత్తనాలు, నానో యూరియా, నానో డి.ఏ.పీ లు వుంటాయని రైతు సోదరులు అందరూ వారం రోజుల పాటు మిర్యాలగూడ రైతు వేదికలో విత్తన మేళా జరుగుతుందని రైతు సోదరులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలన్నారు.

### కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో

## యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు

### ముఖ్యఅతిథిగా ఎస్సై వెంకన్న



**గుర్రంపోడు, జూన్ 22, (జనంసాక్షి)**

నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో సోమవారం విద్యార్థినులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రత్యేక అధికారి విజయ శ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఎస్సై వెంకన్న మాట్లాడుతూ.. విద్యార్థిదశ నుంచే వ్యసనాలకు దూరంగా ఉంటూ, ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను వివరిస్తూ, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యువత సన్మార్గంలో నడిచినప్పుడే సమాజం బాగుపడుతుందని ఆయన పేర్కొన్నారు.అనంతరం పాఠశాల ప్రత్యేక అధికారి విజయ శ్రీ మాట్లాడుతూ.. విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎస్సై వెంకన్న గారు ఇక్కడికి వచ్చి అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదువుకుని సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఇంటి నుంచి వెళ్లిపోయిన యువకుడు

### ఆచూకీ కోసం వెతుకులాట

**రాజపేట జూన్ 22(జనం సాక్షి):**



మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన యువకుడు ఇంటి నుండి వెళ్లిపోయిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చినది. ఎస్సై లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...రేణికుంట గ్రామానికి చెందిన బుడిగే ప్రవీణ్, 26 సం.లు. ఈ నెల 20 వ తేదీ న ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయాడు. కుటుంబ సభ్యులు ఎంత వెతికిన దొరకక పోయే సరికి ప్రవీణ్ వల్ల అమ్మ బుడిగే మంజుల పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయడం తో రాజాపేట ఎస్ ఐ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఎవరికైనా సమాచారం తెలిసిన పోలీస్ స్టేషన్ నందు లేదా పోన్:8712662807 ద్వారా సమాచారం తెలుపగలరని ఎస్ ఐ లింగారెడ్డి తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మిడియా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా రవీందర్ నాయక్

**మేళ్లచెరువు జనంసాక్షి :**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మీడియా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గా ధరావత్ రవీందర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలిపారు. రవీందర్ నాయక్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ కారుల ఆత్మ గౌరవం కోసం పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. స్వ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమకారులు చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రవీందర్ నాయక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి, మీడియా విభాగం నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ

**పెన్ పహాడ్, జూన్ 22 (జనంసాక్షి) ;**



విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ ఐ పస్తాల గోపికృష్ణ తలిపారు.జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని లింగాల. ప్రాథమికోన్నత పాఠశాలలోగంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు డ్రగ్స్ నిర్మూలన, గంజాయి నిర్మూలన పట్ల, విద్యార్థులను చైతన్యవంతం చేసేందుకు, క్రుషి చేయాలని తెలిపారు. విద్యార్థి దశ నుంచే గంజాయి లాంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, జీవితాలను నాశనం చేసే వ్యసనాల బారిన పడకూడదని అన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను వివరించారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడినా, విక్రయించినా, రవాణా చేపట్టిన చట్టపరంగా కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు.విద్యార్థులు కేవలం చదువు, క్రీడలపైనే దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. మత్తుపదార్థాల రహిత సమాజ స్థాపనకు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తామని, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెండే నరసమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**చింతపల్లి, జూన్ 22(జనంసాక్షి)**

చింతపల్లి మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మెండే వెంకటయ్య తల్లి మెండే నరసమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ నరసమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నరసమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, చింతపల్లి సర్పంచ్ కాసారపు శ్రీను, తీదేడు మాజీ సర్పంచ్ విజేందర్ రెడ్డి, మల్లెపల్లి సర్పంచ్ ముద్దం మల్లేష్, గడియారం గౌరారం మాజీ ఎంపీటీసీ గుణమోని కొండల్ యాదవ్, ఉప సర్పంచ్ బాలమోని దేవయ్య, ఉజ్జిని రవీందర్ రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గిరిజన ప్రజలకు సత్వర సేవలందించడమే ఐటీడీఏ ప్రధాన లక్ష్యం

## ఐటీడీఏ పీవో బి.రాల్



భద్రాచలం జూన్ 22 (జనంసాక్షి)
గిరిజన ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించడమే ఐటీడీఏ ప్రధాన లక్ష్యమని అన్నారు. గిరిజన దర్బార్ లో అందిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ యూనిట్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్ కార్యక్రమంలో వివిధ గిరిజన ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, మౌలిక సదుపాయాలు, ఐటీడీఏ లోని ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలను ఐటీడీఏ పిఓ దృష్టికి తీసుకువచ్చారు. గిరిజనులు సమర్పించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన పిఓ, గిరిజనుల సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులు గిరిజనుల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గిరిజన ప్రజల సమస్యలను కేవలం నమోదు చేయడం కాకుండా, వాటి పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. గిరిజన ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఐటిడిఏ యూనిట్ అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు చేరేలా చర్యలు చేపట్టాలని పిఓ తెలిపారు. గిరిజన ప్రజలు తమ వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పించడం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ట్రైబల్ వెల్ఫేర్ ఆనందకుమార్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ చందన ,గురుకులం ఆర్సీవో అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ పాల్గొన్నారు.



# రైతు సమస్యలు పరిష్కరించాలని ఏఐకేఎస్ వినతి

బోనకల్, జూన్ 22,(జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కౌన్సిల్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ సిహెచ్ సుధాకర్ కు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద రావు మాట్లాడుతూ సాగు వ్యయం రోజురోజుకు పెరుగుతుండగా, పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. యూరియా సరఫరాలో ఇబ్బందులకు కారణమవుతున్న యూరియా యాప్‌ను రద్దు చేసి పాత విధానంలో ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా నిధులను జూన్ 30లోపు ఒకే దఫాలో జమ చేయాలని కోరారు. రెండు లక్షల రూపాయలకు పైబడిన పంట రుణాలను కూడా పూర్తిగా మాఫీ చేసి రైతులకు కొత్త రుణాల అర్హత కల్పించాలని, ప్రభుత్వమే ప్రీమియం చెల్లించే సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, తరుగు?తేమ పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని కోరారు. మార్కెట్లో నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు విక్రయిస్తున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వానికి నివేదిక పంపాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చావా గోపాలకృష్ణ, గుడిద నాగేశ్వర రావు, రైతులు పెద్దప్రోలు నాగేశ్వరావు, జి కృష్ణారావు సిపిఐ నాయకులు గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి

## సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ

భద్రాచలం జూన్ 22 (జనంసాక్షి)
ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న ప్రజలకు సంబంధిత అధికారులు వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ పేర్కొన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ అధికారుల సమక్షంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ దరఖాస్తుదారులు కోరిన విధంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రెవెన్యూ కు సంబంధించిన సమస్యలు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు నిరుద్యోగులకు సంబంధించిన వినతి పత్రాలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందులో ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు, పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాలతో నిరుద్యోగులు వారికి సంబంధించిన సమస్యల గురించి పరిష్కరించాలని పలు రకాల సమస్యలపై ప్రజలు అర్జీలు పెట్టుకున్నారన్నారు. ప్రజావాణ "లో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి ఆన్లైన్ చేసి సంబంధిత డివిజన్ అధికారులకు పంపుతూ, ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ తోట రవికుమార్, ఆర్ అండ్ బి డి ఈ సతీష్ మరియు భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కునుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్ ఎన్నిక..

కోదాడ,( జనం సాక్షి):





ఏఐకేఎంఎస్ జిల్లా నూతన కార్యవర్గాన్ని కోదాడలో జరిగిన సూర్యాపేట జిల్లా రెండవ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కునుకుంట్ల సైదులు, ఉపాధ్యక్షులుగా అలుగుబెల్లి వెంకటరెడ్డి, కాశయ్య ప్రధాన కార్యదర్శిగా బొడ్డు శంకర్ సహాయ కార్యదర్శులుగా దాసరి శ్రీనివాస్,కోట మధుసూదన్ రెడ్డి కోశాధికారిగా మేకల కనకరావులతో పాటు మరో 10 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం తో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిఎం డేవిడ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా కునుకుంట్ల సైదులు ,బొడ్డు శంకర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం పట్ల మొండి వైఖరిని అవలంబిస్తూ క్రమంగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే విధానాలకు పాల్పడుతున్నారని ఇది దేశ అభివృద్ధికి తీవ్ర నష్టం జరుగుతుందని, దీనిపై ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాల్సిన కర్తవ్యం ఉందని తెలియజేశారు. తొలకరి ప్రారంభమైన నేపథ్యంలో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా మార్కెట్లో స్వైర వ్యవహారం చేస్తున్నాయని వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు అధికార యంత్రాంగం వైఫల్యం చెందిందని, రైతాంగానికి ఉచితంగా విత్తనాలు, పురుగుమందులు ,ఎరువులు అందజేయాలని, రైతు భరోసాను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేసి వ్యవసాయానికి తోడ్పాటును అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రైతులను ఐక్యం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఖరీఫ్ సీజన్ లో రైతన్న ను ఆదుకోవాలని ఈనెల 28 ,29 ,30 తేదీలలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.



# కక్షిదారురాలి వద్దనే వాంగ్మూలం నమోదు చేసుకున్న న్యాయమూర్తి

భద్రాచలం జూన్ 22 (జనంసాక్షి)
భద్రాచలంలో న్యాయస్థానంలో సోమవారం ఓ మహిళ కోర్టు హాలు మెట్లు ఎక్కి పైకి రాలేక ఇబ్బంది పడుతున్న సమాచారం తెలుసుకొని న్యాయమూర్తే స్వయంగా కోర్టు హాలు నుంచి కిందకు దిగి వచ్చి వాంగ్మూలం నమోదు చేసుకున్న సంఘటన ఇది. మాధవీత అనే మహిళ ఈ కేసు విషయంలో తన వాంగ్మూలం ఇచ్చేందుకు కోర్టు ప్రాంగణంకు చేరుకున్నారు. ఈ సమయంలో ఆమె గర్భాశయ ఆపరేషన్ చేయించుకోవడంతో కోర్టు మెట్లు ఎక్కలేని స్థితిలో ఉంది. దీంతో కానిస్టేబుల్ సహాయంతో విషయం తెలుసుకున్నా ప్రథమశ్రేణి న్యాయాధికారి శివనాయక్ తానే స్వయంగా కోర్టు హాలు నుంచి కిందకు వచ్చి ఆమె వాంగ్మూలంను అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీధర్, న్యాయవాది సమక్షంలో నమోదు చేసుకున్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో కక్షిదారులకు ఇబ్బందులు కలగకుండా న్యాయమూర్తి శివనాయక్ తానే స్వయంగా కోర్టు హాలు నుంచి బయటకు వచ్చి వాంగ్మూలం నమోదు చేసుకోవడం న్యాయమూర్తి మంచి మనసుకు అభినందనలు తెలిపారు. గతంలో సైతం పలుమార్లు ఇదేవిధంగా న్యాయమూర్తి శివనాయక్ కోర్టు హాలు నుంచి కిందకు వచ్చి వాంగ్మూలం నమోదు చేసుకున్నారు.

# పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

## జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాస్ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలు

మేళ్లచెరువు, జూన్ 22 (జనం సాక్షి):
సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలోని భద్రావతి భావన ఋషి సహిత మార్కండేయ స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో 2026 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 500కు పైగా మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థి, విద్యార్థినులకు ప్రతిభా పురస్కారాలు, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి గుడి, బడి రెండూ ఎంతో అవసరమని అన్నారు. గుడి మనిషిని ధర్మ మార్గంలో నడిపిస్తే, బడి సమాజంలో ఎలా జీవించాలో, కష్టసుఖాలను ఎలా ఎదుర్కోవాలో నేర్పుతుందని పేర్కొన్నారు.పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1,000 నగదు బహుమతిని అందజేసి అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహించాలని ఆకాంక్షించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన పద్మశాలి కుల బాంధవులను అభినందించారు.





## వర్గీకరణ రోస్టర్ పాయింట్లు సవరణపై డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన మాల మహానాడు నేతలు

**తిరుమలాయపాలెం జూన్ 22 (జనంసాక్షి)**
ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్లపై మాలలకు జరుగుతున్న అన్యాయంపై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మాల మహానాడు నేతలు ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు గ్రూప్ త్రీ లో ఉన్న మాల వర్గానికి కేటాయించిన ప్రస్తుత రోస్టర్ పాయింట్లను సవరించాలని గ్రూప్ 3 ప్రారంభ పోస్టర్ పాయింట్లు లోనే మాలలకు సముచిత ప్రాధాన్యం కల్పించే విధంగా రోస్టర్ లో సవరణ చేయాలని గ్రూప్ త్రీ వర్గానికి 16వ రోస్టర్ పాయింట్ లోపల అవకాశం కల్పించాలని వారు కోరారు ప్రస్తుతం ఉన్న విధానం వల్ల మాలలు విద్యా ఉద్యోగ అవకాశాలు పూర్తిగా కోల్పోతున్నారని బట్టికి నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాలమహానాడు నేతలు గుంతేటి వీరభద్రం లింగాల రవికుమార్ దాసరి దానియేలు దామల సత్యం దాసరి శ్రీనివాస్ కొరివి భాస్కర్ కరాటే వేణు జమ్మి వీరబాబు కొట్టే నాగేంద్ర కుమార్ చింతమల్ల గురుమూర్తి కొప్పుల రామారావు నూకమల్ల రాజు మెట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగులేని వెంకటాద్రిగూడెం

**దమ్మపేట జూన్ 22 (జనంసాక్షి):**




దమ్మపేట మండలం ముష్టిబండ పంచాయతీలోని చిట్ట చివరి గ్రామమైన వెంకటాద్రి గూడెం గ్రామ ప్రజలు వీధిలైట్లు లేక నెల రోజులుగా చీకట్లోనే గడుపుచున్నారు. ఇదే విషయాన్ని పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దుర్గారావుకి తెలపగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతు మాట దాటవేస్తున్నారు. పంచాయతీ కార్యాలయానికి వెళ్లిన అక్కడ అందుబాటులో ఉండక పోవడంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఓట్ల కోసం ఊరు చుట్టూతిరిగిన రాజకీయ నాయకులు సైతం గ్రామాన్ని మర్చిపోయారు. చుట్టూ పామాయిల్ తోటలు ఉండడం వలన రాత్రివేళలో చీకట్లో బయటికి రావడానికి గ్రామస్తులు భయపడుతున్నారు. గ్రామ కార్యదర్శి విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయడం కారణంగా తాము ఇబ్బందులు పడుతున్నామని, కార్యదర్శి వెంటనే స్పందించి వీధిలైట్లు వేయించకపోతే పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

## ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

**భద్రాచలం జూన్ 22 (జనంసాక్షి)**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారు సోమవారం సందర్భంగా భక్తులకు ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.



# మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు






**బోనకల్ జూన్ 22 ( జనంసాక్షి):**
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ లింగంనేనీ నళిని శ్రీ అధ్యక్షతన, పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోనకల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్స్ తేజావత్ వాల్యా , గూగులోత్ బాలకృష్ణ పాల్గొన్నారు. నేటి సమాజంలో యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో డ్రగ్స్ వినియోగం ఒకటి కొంతమంది విద్యార్థులు స్నేహితుల ఒత్తిడి ఆసక్తి లేదా తాత్కాలిక ఆనందం కోసం మాదగ ద్రవ్యాల వైపు ఆకర్షితులవుతున్నారు, కానీ డ్రగ్స్ వాడకం వ్యక్తిగత జీవితాన్ని కుటుంబాన్ని మరియు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది డ్రగ్స్ వాడటం వల్ల శారీరిక మరియు మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది చదువుపై ఆసక్తి తగ్గిపోతుంది. జ్ఞాపకశక్తి బలహీనపడుతుంది మరియు అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. అంతేకాకుండా డ్రగ్స్ కు బానిస అయిన వ్యక్తులు ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు మరియు చట్టపరమైన సమస్యలు కూడా ఎదుర్కొనే ప్రమాదం డిప్రెసెంట్స్ ఇవి నాడీ వ్యవస్థ పనితీరును మందగింప చేస్తాయి నిద్రమత్తు బలహీనత అలసట కలుగుతాయి ఆలోచన శక్తి మరియు ఏకాగ్రత తగ్గుతాయి ఉదాహరణకు గంజాయి, హెరాయిన్, మార్ఫన్ మరియు నల్లమందు. స్టిమ్యులెంట్స్ మెదడు మరియు నాడీ వ్యవస్థ ఉత్తేజపరిచి అధిక శక్తిని ఉత్సాహాన్ని ఇస్తాయి ఉదాహరణకు కోకాయిన్ మరియు కెఫిన్ భ్రాంతి కలిగించేవి వీటి ద్వారా మెదడు పని తీరును ప్రభావితం చేసి లేని విషయాలు ఉన్నట్లు, లేని శబ్దాలు వినిపించినట్లు అనిపించే భ్రాంతులు కలిగిస్తాయి, వ్యక్తి వాస్తవ ప్రపంచాన్ని సరిగా గుర్తించలేడు పీల్చే మత్తు పదార్థాలు ఇవి పొగలు లేదా వాయువుల రూపంలో తీసుకునే మత్తు పదార్థాలు వీటివల్ల తాత్కాలిక మత్తు, తల తిరగడం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు వస్తాయి ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలుగుతుంది . మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు శారీరిక మానసిక ఆరోగ్య దెబ్బతింటుంది చదువు ఉద్యోగం కుటుంబ జీవితంపై ప్రతికూల ప్రభావం చూపండి నేరాలు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉంటుంది మాదిగ ద్రవ్యాలకు బానిస అయ్యే ప్రమాదం ఉంది.
చట్టం భారతదేశంలో ఎన్ డి పి ఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ ) యాక్ట్ 1985 ప్రకారం మాదకద్రవ్యాలు మరియు మానసిక ప్రభావం కలిగించే మత్తు పదార్థాల నియంత్రణ 145 ఈ యొక్క చట్టం ముఖ్య ఉద్దేశం ఉత్పత్తి తయారీ విక్రయం కొనుగోలు రవాణా మరియు వినియోగాన్ని నియంత్రించడం డ్రగ్స్ అక్రమ రవాణాలను అరికట్టడం నేరస్థులకు కఠిన శిక్షలు విధించడం వంటి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టం 1986 నుంచి అమల్లోకి వచ్చింది. గంజాయి మెదడు పనితీరును ప్రభావితం చేసి మత్తు కలిగిస్తుంది జ్ఞాపకశక్తి ఏకాగ్రత నిర్ణయ సామర్థ్యం తగ్గవచ్చు , తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, కళ్ళు ఎర్ర బడడం మానసిక గందరగోళం, జ్ఞాపక శక్తి తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటారని డ్రగ్స్ పై వాడకంపై తెలంగాణ ప్రభుత్వం అనేక చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ముఖ్యంగా యువత గంజాయి కి అలవాటు పడుతున్నట్లు, తీసుకున్నట్లు తెలిస్తే లాలాజలంలో 24 గంటలు, మనిషి జుట్టులో 90 రోజులు మూత్రంలో 30 రోజులు రక్తంలో 12 గంటలు పాటు ఉంటుంది. విద్యార్థులందరూ కూడా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని చక్కని భవిష్యత్తును ఏర్పాటు చేసుకొని ఉన్నత శిఖాలకి అధిరోహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతొటి. తిరుపతి రావు అధ్యాపకులు జి. జోనాతన్ బాబు, అలానే రాజేంద్ర కుమార్ దొడ్డ. పద్మావతి, ఉన్నాం రామకృష్ణ, మొగిలి రమేష్, సారా. రాజేంద్ర, గుండ . ప్రియ కుమార్ రెడ్డి. ఏ యూ ఎం కృష్ణ, తగరం. యశోద,కుక్కడప శాంతి ప్రియ, లైబ్రరీన్ అనుముల. మోహన్ యూ డి సి మదర్ సాహెబ్, జశ్వంత్ బుజ్జమ్మ, అరుణ, కానిస్టేబుల్ ఆదిత్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు హుండీ లెక్కింపు
### రూ.2.43 కోట్లు ఆదాయం

**భద్రాచలం జూన్ 22 (జనంసాక్షి)**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి వేసవి సెలవుల్లో భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో భారీగా హుండీ ఆదాయం సమకూరింది. సోమవారం రామాలయంలోని హుండీ లను తెరిచి దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది లెక్కింపు నిర్వహించారు. 68 రోజుల అనంతరం హుండీ లెక్కింపు ద్వారా రూ. 2,43,64,452 ఆదాయం లభించింది. అలాగే 51 గ్రాముల బంగారం, ఒక కేజీ వెండి లభించింది. అదేవిధంగా 659 యుఎస్ డాలర్లు, 205 సౌదీ రియాన్స్, 160 యుఏఈ డాలర్లు, 120 స్వీడన్ కర్నూర్‌లు, 100 ఫిలిఫైన్స్ పిస్కో, 100 ఒమన్ బైసాలు లభించాయి. లెక్కించిన నగదును దేవస్థానం ఖాతాలో జమ చేసేందుకు గాను బ్యాంకు అధికారులకు అందజేశారు. కాగా ఏప్రిల్ , మే నెలల్లో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో హుండీ ఆదాయం రూ. రెండు కోట్లు దాటిందని దేవస్థానం అధికారులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు, ఏఈవో భవానీరామకృష్ణ, ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా పాల్గొన్నారు.

## కల్లూరు సబ్-కలెక్టర్ కార్యాలయంలో 'ప్రజావాణి'

**కల్లూరు జూన్ 22(జనంసాక్షి)**
కల్లూరు రెవిన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలో ని అన్ని మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వివిధప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులను సబ్ కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. సంబంధిత అధికారులతో కలిసి ప్రజల నుండి అందిన వినతులు, ఫిర్యాదులు క్షుణ్ణంగా పరిశీలించారు. కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్, స్థానిక ప్రజలు కల్లూరు లోని 30 పడకలనూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఈసీజీ, ఇతర మౌలిక వసతుల సౌకర్యం, కల్పించాలని, కల్లూరులో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, ప్రజావాణిలో దరఖాస్తు లు సమర్పించారు. అర్జీదారులు వివరించిన సమస్యలను ఓర్పుతో ఆలకించిన ఉప కలెక్టర్ , ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ, నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన పరిశీలించి పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



### ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పూర్తిస్థాయిలో

# పుస్తకాలు, యూనిఫామ్ లను అందించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి... తుడుం,ప్రవీణ్

ఖమ్మం, (జనంసాక్షి) :

ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేసి కలెక్టరేట్ ఏవో కి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, నోట్ బుక్స్ అందించలేదు అన్నారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా పలు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని దానితోపాటు మండలాలలో పర్యవేక్షణ చేయాల్సినటువంటి మండల విద్యాశాఖ అధికారి పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయని తక్షణమే వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు కానీ ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా అమలు చేసేటువంటి పరిస్థితి లేదని తక్షణమే దానిని కూడా అమలు చేయాలని తెలిపారు. దానితోపాటు ప్రభుత్వ హాస్టళ్లకు కళాశాలలకు మౌలిక వసతులు కోసం నిధులను కేటాయించాలని




తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా లక్షల రూపాయల్లో తల్లిదండ్రుల నుండి ఫీజులను వసూలు చేస్తున్నారని అయినా కానీ విద్యాశాఖకు సంబంధించినటువంటి అధికారులు చోద్యం చూస్తా ఉన్నారు. జిల్లావ్యాప్తంగా అనేక రకాల కోచింగ్ సెంటర్ల పేరుతో ఇంటర్మీడియట్ కళాశాలలు పుట్టుకొస్తున్న ఇంటర్మీడియట్ అధికారి నిమ్మకు నీరెత్తినట్టుగా ఆ విద్యాసంస్థలకే వత్తాసు పలుకుతూ ఉన్నారని తక్షణమే పర్మిషన్ లేకుండా నడుపుతున్నటువంటి ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను సీజ్ చేయాలని. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా విద్యా రంగాన్ని బలోపేతం చేసే విధంగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ బెజవాడ సాయి శేషు జిల్లా కమిటీ సభ్యులు త్రినాథ్, భాను శ్రీకర్,సుశాంత్, బాలాజీ నాయకులు శ్యామ్, లోహిత్ కుమార్, శ్రీకాంత్, కృష్ణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు పాటించని ఇసుక, కంకర, మట్టి, యాష్ రవాణా చేసే వాహనాలపై చర్యలు తీసుకోవాలి

మధిర, జూన్ 22 (జనంసాక్షి):

మధిర మున్సిపాలిటీ పరిధిలో అడ్డు, అదుపు లేకుండారాత్రి పగలు తేడా లేకుండా ప్రయాణికులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ అతి వేగంగా వాహనాలను నడుపుతున్న ఇసుక, కంకర, మట్టి, యాష్ లారీలు,టిప్పర్లు, ట్రాక్టర్ల నిర్వాహకులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు సిపిఐ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక, కంకర, యాష్ రవాణా చేసే వాహనాలపై కనీసం పై కప్పు లేకుండావాహనాలను తోలటం వల్ల ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరి అజాగ్రత్త వల్లవారు తీసుకు వెళ్లే మెటీరియల్స్ రోడ్ల మీద పడివాహనదారులు ప్రమాదాల బారిన పడి అనేక మందిక్షతగాత్రులు అవుతున్నారని, కొన్ని సందర్భములలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వాహనాల తోలకందారుల వల్ల ప్రజలకు ఏర్పడుతున్న ఇబ్బందులను గుర్తించి నిబంధనలు పాటించని వాహనాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమాలు చేపట్టనున్నట్లు సిపిఐ నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి, ఎంఎ రహీం, మండల కార్యదర్శి కొండలరావు, పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు (జిల్లాసమితి సభ్యులు),మండల కార్యవర్గ సభ్యులు పంగా శేషగిరి, మంగళగిరి రామానుజం, సిరివెరు శ్రీను, చింతపట్ల కృష్ణ. నాగేశ్వరావు పాల్గొన్నారు.




## మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### యాంటీ డ్రగ్స్ సదస్సులో పాల్గొన్న ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి

**తిరుమలాయపాలెం జూన్ 22 (జనంసాక్షి)**

యువతను పట్టిపీడిస్తున్న వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు విద్యార్థి దశ నుంచే అవగాహన అవసరమని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'యాంటీ డ్రగ్స్' (మత్తు పదార్థాల వ్యతిరేక) అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో మత్తు పదార్థాల వాడకం యువత భవిష్యత్తును చీకట్లోకి నెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, కేవలం చదువుపైనే శ్రద్ధ పెట్టాలని హితవు పలికారు. డ్రగ్స్ వంటి వ్యసనాల వల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, కుటుంబాలు రోడ్డున పడతాయని హెచ్చరించారు. మత్తు పదార్థాల నిర్మూలన కేవలం పోలీసుల వల్లే సాధ్యం కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇందుకు సహకరించాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కూసుమంచి సీఐ సంజీవ్, స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక పోలీస్ సిబ్బంది వివిధ రాజకీయ నాయకులు ప్రముఖులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వో కార్యాలయ భవనాన్ని వెంటనే నిర్మించాలి : సీపీఐ(ఎం) డిమాండ్

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**

నూతన ఎమ్మార్వో కార్యాలయ భవనాన్ని వెంటనే నిర్మించాలని, అలాగే భూభారతి, సాదా బైనామా భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్కులు రైతులకు అందజేయాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ, నూతన ఎమ్మార్వో కార్యాలయం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుతం కిరాయి భవనంలో ఎమ్మార్వో కార్యాలయం కొనసాగుతుండడంతో స్థలం ఇరుకుగా ఉండి, వర్షం, ఎండల సమయంలో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. పాత ఎమ్మార్వో భవనం ఇదే ప్రదేశంలో ఉందని భావించి చాలామంది ప్రజలు అక్కడికి వెళ్లి తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. రాష్ట్ర రెవిన్యూ మంత్రి స్పందించి, వీలైనంత త్వరగా నూతన ఎమ్మార్వో కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలంలో సాదా బైనామా భూముల సమస్యలను తక్షణమే పరిష్కరించి రైతుల పేర్లపై పట్టాదారు పాస్‌బుక్కులు జారీ చేయాలని కోరారు. రేషన్ కార్డులు, విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ ధృవపత్రాలు త్వరితగతిన అందించాలని, పై చదువుల కోసం అవసరమైన అన్ని ధృవపత్రాలను ఆలస్యం చేయకుండా వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు తుళ్లూరి నాగేశ్వరరావు, కొమ్ము నాగేశ్వరరావు, జోగుపర్తి ప్రసాద్, హరీష్, కామల్ల సునీల్, మట్టి గురవయ్య, కోడి లింగయ్య, రాజేష్, బాబురావు, కొమ్ము ఉపేందర్, కొమ్ము వెంకన్న, భీమ భిక్షం, పోలేబోయిన ముతయ్య తదితరులు, మండల కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.






## ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై చర్యలు తీసుకోవాలి ?

### మిలీనియం స్కూల్‌లో అక్రమంగా విక్రయిస్తున్న పుస్తకాలు, యూనిఫాంలను సీజ్ చేయించిన పీడీఎస్‌యూ

**ఖమ్మం, (జనంసాక్షి) :**



విద్య హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రు లపై ఆర్థిక భారం మోపుతూ పాఠశాల ఆవరణలోనే పుస్తకాలు బలవంతంగా విక్రయిం చడం దుర్మార్గమైన చర్య అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఖమ్మం నగరంలోని మిలీనియం హై స్కూల్ యాజ మాన్యం విద్యా శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫాం ల విక్రయాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట నిరసన ధర్నా నిర్వహించబడింది. విద్యార్థులు, తల్లిదండ్రు లపై జరుగుతున్న ఈ దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు స్పందించి పి డి ఎస్ యూ తనిఖీలు నిర్వహించగా ఇ తనిఖీలలో భారీ ఎత్తున పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించి లక్షల రూపాయల విలువైన పుస్తకాలను సీజ్ చేయడం జరిగింది. ఇది విద్యార్థి, తల్లిదండ్రుల హక్కుల కోసం జరిగిన పోరాటానికి లభించిన విజయమని పీడీఎస్‌యూ పేర్కొంది. ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకోవడం తక్షణమే నిలిపివేయాలని, విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కేసులు నమోదు చేయాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. అలాగే జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమంగా పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. విద్యను వ్యాపార వస్తువుగా మార్చే కార్పొరేట్, ప్రైవేట్ విద్యా విధానాలకు వ్యతిరేకంగా పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించింది. ఈ కార్యక్రమలో జిల్లా నాయకులు సందీప్, హరి,సాధిక్, ప్రవీణ్,గోపి,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై చర్యలు తీసుకోవాలి



**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 22 ( జనంసాక్షి):** విద్య హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతూ పాఠశాల ఆవరణలోనే పుస్తకాలు బలవంతంగా విక్రయించడం దుర్మార్గమైన చర్య అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఖమ్మం నగరంలోని మిలీనియం హై స్కూల్ యాజమాన్యం విద్యా శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులపై జరుగుతున్న ఈ దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం తో, అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించగా, భారీ ఎత్తున పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించి లక్షల రూపాయల విలువైన పుస్తకాలను సీజ్ చేయడం జరిగింది. ఇది విద్యార్థి, తల్లిదండ్రుల హక్కుల కోసం జరిగిన పోరాటానికి లభించిన విజయమని పీడీఎస్‌యూ పేర్కొంది. ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకోవడం తక్షణమే నిలిపివేయాలని, విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కేసులు నమోదు చేయాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. ఈ కారిక్రమలో సందీప్, హరి, సాధిక్,ప్రవీణ్,గోపి,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా చూడాలి

## ఖమ్మం ఏసీపీ రమణమూర్తి

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 22 (జనంసాక్షి)** యువత మాదకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపి రమణమూర్తి అన్నారు. మత్తు పదార్దాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నగరంలోని స్టెమ్ పార్క్ జూనియర్ కళాశాల జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉందని, యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడడం మన అందరి బాధ్యత అని అన్నారు. చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు వుంటాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్, ప్రిన్సిపాల్ శ్రీధర్ పాల్గొన్నారు.



## ఖమ్మంలో మాదక ద్రవ్యాల రహిత సమాజంపై

# అవగాహన సదస్సు

**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం అర్బన్ సీఐ భాను ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని విద్యార్థులను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల మహమ్మారి నేటి యువత భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తోందన్నారు. మానసిక ఒత్తిడి, చెడు స్నేహాలు, తాత్కాలిక ఉపశమనం కోసం యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని చెప్పారు. దీనివల్ల ఆరోగ్య సమస్యలతో పాటు నేరప్రవృత్తి కూడా పెరుగుతుందని హెచ్చరించారు. సీఐ భాను ప్రకాష్ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అని, మత్తుకు దూరంగా ఉంటేనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. కళాశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్య అందించి చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిరోధక కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.



## ఈనెల 23న ఎర్రుపాలెంలో

## విత్తన మేళా

**ఎర్రుపాలెం, జూన్ 22 (జనంసాక్షి):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 23 నుండి ఎర్రుపాలెం మండలంలోని అన్నీ రైతు వేదికలలో విత్తన మేళానిర్వహించబడనున్నట్లు ఎర్రుపాలెం వ్యవసాయ అధికారి అన్న బోయినపల్లి సాయి శివ సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన 7 సన్న రకాల వరి విత్తనాలు, అపరాలలో మన మండలంలో అందుబాటులో ఉన్న అన్ని విత్తనాలను ప్రైవేట్ డీలర్స్ సహకార సంఘాలు అందుబాటులో ఉంటాయన్నారు. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించామన్నారు. అదే విధంగా నానో యూరియా, నానో డిఏపి కూడా అందుబాటులో ఉంటాయని, రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి బోయిన్పల్లి సాయి శివ తెలిపారు.

# ఇందిరమ్మ పథకం వెంటనే వెంటనే అమలు చేయాలి :వై విక్రమ్

## కార్పొరేషన్ కార్యాలయం వద్ద సీపీఎం 27వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

**ఖమ్మం, (జనంసాక్షి) :** ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసింది అని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ విమర్శించారు. ఖమ్మం నగరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద సీపీఎం పార్టీ 27వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో వై విక్రమ్ మాట్లాడుతూ 27వ పరిధిలోని శ్రీనువాస నగర్ ప్రాంతంలో అనేక మందికి ఐదు లక్షల ఇందిరమ్మ పథకం కింద అర్హత వున్నప్పటికీ వారికి ఆ పథకం కింద లబ్ధిదారులను ఎంపిక చేయలేదు అని ఆరోపించారు. ఈ ప్రాంతంలో రోడ్ వెడల్పు కోసం పేద ఇళ్లు కూల్చాలని ప్రయత్నం జరిగింది అని పేదల ఇళ్లు కూల్చడం పని ఆపాలని డిమాండ్ చేశారు రెండు విడత ఐదు లక్షల ఇందిరమ్మ పథకం ప్రారంభం చేస్తామని మంత్రులు, అధికారులు ఇచ్చిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. పెన్షన్ 2000 రూపాయలు నుంచి 4000 వేలు పెంచుతాం అని రేవంత్ రెడ్డి ప్రభుత్వ హామీ అమలు కావడం లేదు అని విమర్శించారు. కొత్త పెన్షన్ లు ఇస్తామని ఈమధ్య ప్రభుత్వం హడావుడి చేసి తిరిగి మళ్లీ అధికారులు మౌనం వహిస్తున్నారు అని విమర్శించారు. మహిళా పథకం కింద వైట్ రేషన్ కార్డు వున్నవారికి నెలకు 2500 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా వున్నాయి అని, కమిషనర్, జిల్లా మంత్రి దృష్టి సారించాలి అని డిమాండ్ చేశారు. నగరంలో వేలాది మంది అర్హత వున్న వారు అద్దె ఇళ్లలో వుంటున్నారు అని వారికి వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భుక్యా శ్రీనువాసురావు, ఎస్‌కె మీరా సాహిబ్, ఎస్‌కె సైదులు, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాలను సందర్శించిన ఎంపిఓ టి కృష్ణ



**ఎర్రుపాలెం,జూన్ 22 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలను ఎంపీఓ టి కృష్ణ కృష్ణ సోమవారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. భోజనశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలోని వంటశాలను, పరిసరాలను అధ్యాపకులతో కలిసి పరిశీలించారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రత నాణ్యమైన విద్య మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం సక్రమంగా విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరమేశ్వరి, అధ్యాపకులు ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి ఏలేశ్వరరావు, పాల్గొన్నారు.



## నేటి నుంచి ధర్వేశిపురం ఎల్లమ్మ అమ్మవారి
# బ్రహ్మోత్సవాలు ప్రారంభం

○ఈనెల 24న అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి హాజరుకానున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

○బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ అధికారులు..

**కనగల్లు, జూన్ 22 (జనంసాక్షి)**
నేటి నుంచి ఈ నెల 25 వరకు ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాలకు సంబంధించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ పాలకమండలితోపాటు అధికారులు పటిష్టమైన ఏర్పాట్లను పూర్తి చేశారు.



**ఎల్లమ్మ వెలసిన తీరు**
అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి ముగ్గురమ్మల మూలపుటమ్మ మహా స్వరూపిణి అయిన ఎల్లమ్మ అమ్మవారు నల్లగొండ పట్టణానికి 11 కిలోమీటర్ల దూరంలో మండలంలోని ధర్వేశిపురం (పర్వతగిరి) రెండు గ్రామాల సరిహద్దు లో శ్రీ శ్రీ ఎల్లమ్మ దేవతగా చిన్న పుట్టలో వెలిసి పరిసర గ్రామాల వారు ప్రతిరోజు ఎడ్ల బండ్ల మీద, సైకిళ్ల మీద తమకు పండిన పంటలు పాలు అమ్ముకోవడానికి పట్టణ కేంద్రానికి తీసుకువెళ్లే సమయంలో నాగుపాము పుట్టలో నుంచి బయటికి వెళ్లి అక్కడి నుంచి వెళ్లే ప్రజలకు కనిపించి మాయమై పోయేది. ప్రతిరోజు వారు వెళుతున్న సమయానికి కనిపించడంతో ప్రజలు పసుపు, కుంకుమ పుట్ట కన్నేళ్ళ మీద చల్లి,అగర్బత్తీలు, వెలగించి కొబ్బరికాయలు, కొట్టి పుట్టలో పాలు పోసి కోడిగుడ్డు పెట్టి మొక్కి వెళ్లేవారు. తమ పనులను ముగించుకొని వచ్చేసరికి పుట్టపై పెట్టిన వస్తువులు కనిపించకపోవడంతో అమ్మవారు వెలిసిందని ప్రజలు ప్రగాఢ నమ్మకంతో పుట్టపై చిన్న తాటాకు కమ్మలతో పందిరివేసి మంగళ, శుక్రవారం రోజులలో పుట్ట వద్ద ఎల్లవేళలా ఎల్లమ్మకు పూజలు చేసి తమ కోరికలు తీర్చుతున్నదని అన్ని మతాలవారు అమ్మవారిని దర్శించుకుని మానసిక ఆరోగ్య కుటుంబ సంతాన వ్యవసాయ వ్యాపార అభివృద్ధి కొరకు కొబ్బరికాయ ముడుపు కట్టి 11 సార్లు ప్రదక్షిణ చేసి అమ్మవారి వద్ద ఉన్న వేప చెట్టుకు ముడుపు కట్టి వెళ్లేవారు. కోరిన వెంటనే కోరికలు తీర్చే తల్లిగా వెలుగొందుతూ దినదిన అభివృద్ధి చెందుతూ భక్తులందరికీ ఆరాధ్య దేవతగా వెలుగొందుతున్న సమయంలో ఎల్లమ్మ తల్లిని భక్తుల అభీష్టంమేరకు , ప్రజా ప్రతినిధులు సిఫారసుతో దేవదాయ ధర్మదాయ శాఖ ఆధీనంలోకి తీసుకొని ఆలయ నిర్మాణానికి దేవదాయ శాఖ నిధుల కేటాయింపుతో, దాతల సహకారం తీసుకొని ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. ఆలయ వద్దకు జిల్లా నలుమూల నుంచే కాకుండా హైదరాబాద్, మహబూబ్నగర్, ఖమ్మం, జిల్లాల నుంచి భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి పెద్ద సంఖ్యలో వచ్చి కానుకలను సమర్పించు కునేవారు. అంచలంచలుగా ఆలయం అభివృద్ధి చెందుతూ6ం గ్రేడు స్థాయిలో వెళ్లిజిల్లాలోనే ఎల్లమ్మ అమ్మవారు ప్రథమ స్థానములు నిలిచింది. ప్రతి సంవత్సరం యజ్ఞశ్రీ బేరం భాస్కర శర్మ గారి ఆధ్వర్యంలో అమ్మవారికి కళ్యాణ మహోత్సవాలు జరుగుతున్నాయి...





నేడు అమ్మవారి ఆలయం వద్ద తెల్లవారుజామునే మంగళ వాయిద్యములతో సుప్రభాత సేవ బాల భోగ నివేదన ధ్వజరోహణ, మంత్రపుష్పములు గవంత పూజలు, సాంప్రదాయ రీతిలో హోమములు నిర్వహించి నీరాజనం మంత్ర పుష్పములు అనంతరం ఎదుర్కోళ్ళు మహోత్సవం నిర్వహిస్తారు. 24 న ఉదయం 10 :30 నిమిషాలకు శ్రీ జమదగ్ని మహర్షి ఎల్లమ్మ దేవతా మూర్తుల 24వ వార్షిక తిరు కళ్యాణా మహోత్సవా నికి రాష్ట్ర రోడ్లు భవనముల ఒ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కాలినట్లు అధికారు లు తెలిపారు. 25న ఉదయం 8 గంటలకు గవంత పూజలు 108 కలశములతో అష్టోత్తర శతఘటభిషేక మహోత్సవం, సాయంత్రం ధర్వేశిపురం, పర్వతగిరి గ్రామాల నుండి బోనాలు తీసే కార్యక్రమం కొనసాగగా ఏకాంత సేవ తదితర కార్యక్రమాలు ఆలయం వద్ద కొనసాగుతాయని తెలిపారు.




## పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత

**చిలుకూరు, జూన్ 22 (జనంసాక్షి):**
పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని కోరుతూ అఖిల భారత కిసాన్ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ధ్రువకుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య మాట్లాడుతూ రైతు భరోసా నగదును రైతుల ఖాతాలో జమ చేయాలని, పంటల బీమా పథకాన్ని రూపొందించి అమలు చేయాలని యూరియా యాప్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. 22, 23 తేదీలలో జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ, ఎమ్మార్వో కార్యాలయాల ముందు ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ముక్క వీరబాబు, పుట్టపాక అంజయ్య, నారాయణ, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.





## మిత్రుడి పుట్టినరోజున అనాథల ఆకలి తీర్చిన స్నేహితులు

### చౌటుప్పల్ అమ్మానాన్న ఆశ్రమంలో ఆరుట్ల 'బ్రదర్స్ యూత్' అన్నదానం

**చౌటుప్పల్ జూన్ 22(జనంసాక్షి)**
ప్రాణస్నేహితుడి పుట్టినరోజును పురస్కరించుకుని ఆరుట్ల గ్రామ యువత మానవత్వాన్ని చాటుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాథ ఆశ్రమంలో ఆరుట్ల 'బ్రదర్స్ యూత్' సభ్యులు, స్నేహితులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అనాథలకు, అభాగ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.తమ ప్రియతమ మిత్రుడి అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోయిన స్నేహితులు.. అతని పుట్టినరోజున అనాథల ఆకలి తీర్చడమే నిజమైన నివాళి అని భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ మా ప్రాణ స్నేహితుడు మమ్మల్ని విడిచివెళ్లడం తీరని లోటు. అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఈ పుట్టినరోజున ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ బ్రదర్స్ యూత్ సభ్యులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన క్రాంతి యూత్

**భూదాన్ పోచంపల్లి, జూన్ 22 (జనంసాక్షి) :**
మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన గుర్రాల మల్లయ్య (56) అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి అండగా క్రాంతి యూత్ నిలిచింది. క్రాంతి యూత్ ఆధ్వర్యంలో అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మరియు సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.25,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ, అధ్యక్షులు మాకోలు రాజశేఖర్, ఉపాధ్యక్షులు బండి బుచ్చిబాబు, గౌరవ సభ్యులు బండి రవి, ఎర్ర లక్ష్మణ్, గడ్డం శెట్టి, ఉడుతల వాసుదేవ్, ఎదునోజు జయప్రకాశ్, నిరుడు నాగభూషన్, చెక్క ప్రభాకర్, బండి ఆనంద్, ఉడుతల సాయి, ఉడుతల శివ, గడ్డం పవన్, పెద్దలు ఎర్ర పెద్ద శంకరయ్య, పట్నం బుచ్చయ్య, బండి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## పునః ప్రతిష్ట లో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన : మాజీ ఎమ్మెల్యే

**చిలుకూరు, జూన్ 22 (జనంసాక్షి):**
చిలుకూరు మండలం చెన్నారిగూడెం గ్రామంలో సాయిబాబా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సాయి బాబాను ప్రతిష్టించి దేవునిగా ఆరాధించడం మతసామరస్యానికి ప్రతిక అని కమిటీసభ్యులను కొనియాడారు. అన్నదాన కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్న యువతీ యువకులను, గ్రామస్తులను అభినందించారు. దేవాలయ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తదనంతరం కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టపాక లింగరాజు, మండల అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి, బిఆర్ఎస్ గ్రామ నాయకులు గంట శీను, పుట్టపాక కొండయ్య, జోనబోయిన బిక్షం, కమిటీ సభ్యులు కమతం బుచ్చమ్మ, లక్ష్మి , సంపతి వెంకన్న, కోటయ్య, గ్రామ పెద్దలు, యువతి,యువకులు, తదితరులు పాల్గొన్నారు.





# గడికోట ను పర్యాటక కేంద్రంగా మార్చాలని మంత్రికి వినతి

**రాజాపేట జూన్ 22( జనం సాక్షి):**
రాజాపేట మండల కేంద్రంలోని రాజపేట సంస్థానం కోటను పర్యాటక కేంద్రంగా మార్చాలని మంత్రి జూపల్లి సోమవారం విన్నవించుకున్నారు. ఆలేరు నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జూపల్లిని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, బుడిగె పెంటయ్య గౌడ్, సర్పంచ్ పోరం అధ్యక్షులు రంగ నరేష్ గౌడ్ జయ రాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక వ్యాపారులకు గండికొడుతున్న అక్రమ హోల్‌సేల్ వ్యాపారాలు

**◆బయటి రాష్ట్రాల వ్యాపారుల అక్రమ దందాతో స్థానికులకు భారీ నష్టం**

**◆దో నెంబర్ మాల్ అమ్మకాలు**




పేరిట పూజిత అపార్ట్మెంట్ సందులో గోప్యంగా ఒక షాపు ఉడిపి హోటల్ ముందల ఇంకొక షాపు నడిపిస్తూ వ్యాపారం చేస్తూ నల్లగొండ పట్టణాన్ని ఏలే స్థాయికి ఎదిగారు. బ్రాండెడ్ ముసుగులో నాణ్యత లేని దో నెంబర్' (నకిలీ) మాల్‌ను విచ్చలవిడిగా విక్రయిస్తూ.. కోట్లాది రూపాయల టర్నోవర్‌తో పన్నుల ఎగవేత దారులుగా మారుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.నల్లగొండలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి వ్యాపారాలు నిర్వహిస్తున్న కొందరు వ్యాపారుల తీరుపై స్థానిక వ్యాపార వర్గాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. నాణ్యత లేని వస్తువులను తక్కువ ధరలకు విక్రయించడం, పన్ను నిబంధనలను పాటించడం లేదనే ఆరోపణలు, భారీ స్థాయిలో హోల్‌సేల్ వ్యాపారాలు నిర్వహించడం వల్ల స్థానిక వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని చెబుతున్నారు.ఏళ్లుగా నల్లగొండలో వ్యాపారాలు చేస్తూ స్థానికులకు ఉపాధి కల్పిస్తున్న వ్యాపారులు జీఎస్టీ, షాపుల అద్దెలు, విద్యుత్ బిల్లులు, సిబ్బంది జీతాలు చెల్లిస్తూ వ్యాపారం నిర్వహిస్తుంటే, కొందరు వ్యాపారులు తక్కువ ధరల పేరుతో మార్కెట్‌ను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. దీనివల్ల స్థానిక దుకాణాల అమ్మకాలు గణనీయంగా తగ్గిపోయాయని, చాలామంది వ్యాపారులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారని వ్యాపార సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

**దో నెంబర్ మాల్ అమ్మకాలు:**
అలాగే నకిలీ లేదా నాణ్యత లేని వస్తువుల విక్రయాల వల్ల వినియోగదారులు కూడా నష్టపోతున్నారని అంటున్నారు. తక్కువ ధరకు కొనుగోలు చేసిన వస్తువులు కొద్ది రోజుల్లోనే పాడైపోవడంతో మళ్లీ కొత్తవి కొనాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు. దీంతో వినియోగదారుల డబ్బుతో పాటు స్థానిక వ్యాపారుల వ్యాపార అవకాశాలు కూడా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానిక వ్యాపారుల అభిప్రాయం ప్రకారం, అక్రమ వ్యాపారాలపై జీఎస్టీ, లేబర్, వాణిజ్య పన్నులు, వినియోగదారుల పరిరక్షణ శాఖలు ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. నిబంధనలు పాటించే వ్యాపారులకు రక్షణ కల్పిస్తూ, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# పెద్దవూర మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా జటావత్ కృష్ణ నాయక్ నియామకం

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు**

**మాజీ సిఎల్పీ నేత జానారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన కృష్ణ నాయక్**

**పెద్దవూర, జూన్ 22 (జనంసాక్షి )**
పెద్దవూర మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మండలంలోని చింతపల్లి తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జటావత్ కృష్ణ నాయక్ నియామకమయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఖఅఅ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.
తాను మండల అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల జటావత్ కృష్ణ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ సిఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జటావత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూతనపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి ధన్యవాదాలు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. నా నియామకానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి కి సీనియర్ నాయకులు కర్నాటి లింగారెడ్డి కి మరియు మండల కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు నా ప్రత్యేక కృతజ్ఞతలు కృష్ణ నాయక్ నియామకం పట్ల పెద్దవూర మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు






## మత్తు పదార్థాలను నిర్మూలించడం ప్రతి ఒక్కరి భాద్యత చందంపేట ఎస్సై లోకేష్

**చందంపేట మత్తుపదార్థాల (గంజాయి) నిర్మూలన పై అవగాహన**

**చందంపేట జూన్ 22(జనంసాక్షి)**
అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో చందంపేట మండలం కేంద్రం లో డ్రగ్స్ అవేర్నెస్ వీక్ అనే కార్యక్రమాన్ని చందం పేట ఎస్సై లోకేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆయన మాట్లాడుతూ నిషేధిత గంజాయి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని సూచించారు.గంజాయి మత్తులో నేరాలు చేసి సమాజంలో నేరస్తులుగా మారవద్దని స్పష్టం చేశారు. గంజాయి వాడినా, సాగు,రవాణా చేసినా చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు.క్షణ కాలం సంతోషం కోసం విద్యార్థులు నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేసుకోవద్ద న్నారు. అన్నారు.గంజాయి, సారా .వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల దానిని సేవించిన వారి మానసిక వ్యవస్థ దెబ్బ తింటుందన్నారు. ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉంటుంది. అమాయక యువత తెలిసీ తెలియక మత్తు పదార్థాలకు బారిన పడకూడదన్నారు.విద్యార్థి దశలోనే గాడి తప్పుతూ డ్రగ్స్ మత్తులో పడి యువత తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా వీటిని విక్రయించిన లేదా సేవిం చిన కఠిన చర్యలు తీసుకుంటామని చందంపేట ఎస్సై లోకేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛత, విద్య, సామాజిక బాధ్యతలపై వాసవి క్లబ్ ప్రత్యేక కార్యక్రమం

**హాలియాలో వాసవి క్లబ్ ద్వారా విజయవంతంగా "డాన్ టు డెస్క్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు**

**హాలియా, జనం సాక్షి జూన్ 22, 2026:**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశానుసారం హాలియా వాసవి వనిత క్లబ్ మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో "డాన్ టు డెస్క్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎఇఅ ఆఫీసర్ యర్రమళ్ళ శ్రవణ్ కుమార్ గారు మరియు గెస్ట్ ఆఫ్ హానర్‌గా ఐపిసి విజయ భాస్కర్ గారు హాజరయ్యారు.కార్యక్రమానికి ఐపిసి కొండూరు శోభన్ బాబు గారు, రీజియన్ చైర్మన్ గందె మహేష్ గారు, ఆర్ఎస్ కుక్కడపు ఝాన్సీ లక్ష్మి గారు, జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హాలియా వనిత క్లబ్ అధ్యక్షురాలు పాంపాటి నిర్మలాదేవి గారు, ప్రధాన కార్యదర్శి నీలా ఉషారాణి గారు, కోశాధికారి నీల పద్మ గారు, వాసవి క్లబ్ అధ్యక్షుడు కేస్ శేఖర్ గారు, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి అంకి శెట్టి రమేష్ గారు, కోశాధికారి చిట్టిపోలు సురేందర్ గారు మరియు వనిత, వాసవి క్లబ్ సభ్యులు కార్యక్రమంలో కీలకంగా పాల్గొన్న ట్లుగా నిర్వహణ బృందం తెలిపారు. కార్యక్రమంలో డాన్ టు డెస్క్ విషయాలపై అవగాహన, స్వచ్ఛత, విద్యా మరియు సామాజిక బాధ్యతలపై ప్రజలకు సమాచారం అందిం చడం, యువతలో ఓ వార్తాదాయక బాధ్యత పెంపొందించడం వంటి అంశాలపై ప్రసంగాలు, చర్చలు నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులు, సభ్యులు పట్టుద లతో ఏర్పాట్లు చూసి అన్ని కార్యక్రమాలు సజావుగా జరిగాయని తెలిపారు.






## పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల పరంపరం..

**నూతనకల్ జూన్ 22(జనంసాక్షి)**
మండలంలో పీఎం శ్రీ ఉన్నత పాఠశాల నూతనకల్ నందు క్రొత్త అడ్మిషన్ల పరంపరం కొనసాగుతుందని ఎంఈఓ రాములు నాయక్ తెలిపారు సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల నుండి నూతనంగా ఎస్.కె ఆఫ్ష తబస్సుమ్ అడ్మిషన్ పొందడంతో నూతనంగా వచ్చిన అడ్మిషన్లు 50 పూర్తయినయని సంతోషం వ్యక్తం చేశారు ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్య, యోగ విద్య ఆర్ట్ క్రాఫ్ట్ మరియు అన్ని రకాల వసతులతో తల్లిదండ్రులకు ఎలాంటి భారం లేకుండా ఉచిత నాణ్యమైన విద్య అందుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తున్నారని ఎంఈఓ అన్నారు విద్యార్థుల చేరికపై పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలోఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## ఎస్ఐ హనుమా నాయక్

**చిలుకూరు, జూన్ 22 (జనంసాక్షి):**
యువత మాదకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని చిలుకూరు ఎస్ఐ హనుమా నాయక్ అన్నారు. మత్తు పదార్ధాల నియంత్రణపై చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని, యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడడం మన అందరి బాధ్యత అని అన్నారు. చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల బారిన పడతారన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయ విక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని.. కఠినశిక్షలు వుంటాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితం గా వైద్య సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, ఏఎస్ఐ వెంకటేశ్వరరావు ,హెడ్ కానిస్టేబుల్ నాగరాజు ,కానిస్టేబుల్ సలీం,తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







## అన్నదాతకు అన్నీ కష్టాలే.. పట్టించుకునే నాథుడే లేడా..?

◆దేశానికి అన్నం పెట్టే రైతన్న కన్నీటితో.. ◆నలిగిపోతున్న దేశానికి వెన్నెముక..◆ సకాలంలో అందని రైతు భరోసా' సాయం..
◆ఆకాశాన్ని తాకుతున్న ఎరువుల ధరలు.. ◆దిక్కుతోచని స్థితిలో ఖరీఫ్ రైతాంగం!◆ ఎల్నినో ప్రభావం, ప్రభుత్వాల ఉదాసీనత..
◆నిలిచిపోయిన రుతుపవనాలు 38 శాతం వర్షపాత లోటుతో రైతాంగం ఆందోళన.. ◆ఖరీఫ్ పంటలపై ప్రభావం..
జూన్ చివరి వారంలో మార్పు వచ్చే అవకాశం..

**చండూరు, జూన్ 22 (జనంసాక్షి)**
ముందస్తుగానే ప్రవేశించి ఆశలు రేకెత్తించిన నైరుతి రుతుపవనాల ప్రయాణం ఒక్కసారిగా నిలిచిపోయింది. జూన్ 4వ తేదీనే దేశంలోకి అడుగుపెట్టినప్పటికీ, ఆ తర్వాత వాటి గమనం పూర్తిగా మందగించింది. సాధారణంగా జూన్ మొదటి రెండు వారాల్లో దేశవ్యాప్తంగా విస్తరించాల్సిన రుతుపవనాలు ఒకే చోట నిలిచిపోవడంతో భారత్‌లో వర్షపాత లోటు తీవ్రంగా పెరుగుతోంది. ఇది అటు రైతాంగాన్ని, ఇటు నీటిపారుదల అధికారులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.జూన్ 4వ తేదీన కేరళను తాకి, జూన్ 15 నాటికి దక్షిణాది, ఈశాన్య భారతదేశాన్ని చుట్టేసిన రుతుపవనాలు ఆ తర్వాత మునుపెన్నడూ లేని విధంగా స్తంభించిపోయాయి. జూన్ 1 నుంచి జూన్ 17 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా ఏకంగా 38% వర్షపాత లోటు నమోదైంది. ముఖ్యంగా దేశానికి అన్నపూర్ణగా భావించే మధ్య భారతదేశంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇక్కడ ఏకంగా 62% వర్షపాత కొరత ఏర్పడింది. జూన్ 23 వరకు రుతుపవనాలు కోలుకునే అవకాశం కనిపించడం లేదని శాటిలైట్ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి.

**రుతుపవనాల కదలికలను తొక్కిపెడుతున్న కారణాలు**
పసిఫిక్ మహాసముద్రంలో ఎల్నినో పరిస్థితులు వేగంగా బలపడుతున్నాయి, ఇది రుతుపవనాల శక్తిని దెబ్బతీస్తోంది.ఉష్ణమండలంలో వర్షాలను తెచ్చే 'మ్యాడెన్ జూలియన్ ఆసిలేషన్' ప్రస్తుతం హిందూ మహాసముద్రానికి దూరంగా, అత్యంత బలహీనంగా ఉంది.ఉత్తర భారతదేశంలో సంభవించిన బలమైన పశ్చిమ అలజడుల వల్ల పొడిగాలులు దక్షిణ దిశగా విస్తరించి, మేఘాలు ఏర్పడకుండా అడ్డుకుంటున్నాయ.హిందూ మహాసముద్రం నుంచి భారత్ వైపు మేఘాలను మోసుకొచ్చే సోమాలి జెట్ పవనాలు బలహీనపడ్డాయి.బంగాళాఖాతంలో కూడా ఎలాంటి అల్పపీడనాలు ఏర్పడటం లేదు.ప్రస్తుతం ఇండియన్ ఓషన్ డిపోల్ తటస్థంగా ఉంది. ఇది పాజిటివ్‌గా ఉంటే వర్షాలు పడేవి, కానీ తటస్థంగా ఉండటం వల్ల రుతుపవనాలకు అదనపు బలం లభించడం లేదు.వాతావరణంలో తేమ ఉన్నప్పటికీ, గాలి కిందికి అణిచివేయబడటం వల్ల మేఘాలు పైకి లేచి వర్షించే ప్రక్రియ జరగడం లేదు. అరేబియా సముద్రం, బంగాళాఖాతం నుంచి వచ్చే గాలులు కలవకపోవడం వల్ల ప్రధాన ప్రాంతాల్లో వర్షాలు పడటం లేదు. దీనివల్ల జూన్ చివరి నాటికి వర్షపాత లోటు 45%కి చేరినా ఆశ్చర్యం లేదని, ఇది ఖరీఫ్ పంటల విత్తనాలు వేసే రైతులను తీవ్రంగా దెబ్బతీస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతానికి రుతుపవనాలు నిలిచిపోయినప్పటికీ, జూన్ చివరి వారం నుంచి పరిస్థితులు మెరుగుపడతాయని వాతావరణ నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మ్యాడెన్ జూలియన్ ఆసిలేషన్ భారత్‌కు అనుకూలమైన దశలోకి ప్రవేశించనుండటం, క్రాస్ ఈక్వాటోరియల్ గాలులు మరియు తూర్పు గాలులు బలపడనుండటంతో జూన్ చివరి నాటికి పొడి వాతావరణం తొలగిపోయి రుతుపవనాలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు.ప్రకృతి కన్నెర్ర జేయడమే కాకుండా, పాలకుల ఉదాసీనత కూడా రైతును కోలుకోలేని దెబ్బతీస్తోంది. ఒకవైపు పెట్టుబడులు పెరిగిపోయి, ఎరువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితులతో విత్తనాలు వేసేందుకు వీల్లేని దుస్థితి నెలకొంది. వీటన్నింటికీ తోడు, రైతులకు ఆర్థికంగా చేదోడుగా నిలవాల్సిన 'రైతు భరోసా' సాయం కూడా సకాలంలో అందడం లేదు.పెట్టుబడి చేతిలో లేక, ఆకాశం వైపు ఆశగా చూస్తూ, అప్పుల ఊబిలో కూరుకుపోతున్న అన్నదాతల బాధలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడనే వేదన గ్రామీణ ప్రాంతాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. "రైతు బాగుపడే రోజులు ఎప్పుడు వస్తాయో.. మా కష్టాలు తీర్చే నాయకుడు ఎక్కడున్నాడో.." అంటూ దేశానికి అన్నం పెట్టే రైతన్న కన్నీటితో ఎదురుచూస్తున్నాడు.



## నిష్పక్షపాత విచారణకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలు

**నల్లగొండ ప్రతినిధి, జూన్ 22(జనం సాక్షి):**
నల్గొండ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు.జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 43 మంది బాధితులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా అందిన ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న కేసులు, భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి తగిన సూచనలు చేశారు.ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ తెలిపారు. ఎలాంటి సంకోచం లేకుండా ప్రజలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రీవెన్స్ డే సందర్భంగా అందిన వినతులపై సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన క్రాంతి యూత్

**భూదాన్ పోచంపల్లి, జూన్ 22(జనం సాక్షి ) :**
మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన గుర్రాల యల్లయ్య (56) అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి అండగా క్రాంతి యూత్ నిలిచింది. క్రాంతి యూత్ ఆధ్వర్యంలో అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మరియు సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.25,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ, అధ్యక్షులు మాకోలు రాజశేఖర్, ఉపాధ్యక్షులు బండి బుచ్చిబాబు, గౌరవ సభ్యులు బండి రవి, ఎర్ర లక్ష్మణ్, గడ్డం శెట్టి, ఉడుతల వాసుదేవ్, ఎదునోజు జయప్రకాశ్, నిరుడు నాగభూషన్, చెక్క ప్రభాకర్, బండి ఆనంద్, ఉడుతల సాయి, ఉడుతల శివ, గడ్డం పవన్, పెద్దలు ఎర్ర పెద్ద శంకరయ్య, పట్నం బుచ్చయ్య, బండి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# రవాణా సౌకర్యంతో విద్యార్థుల డ్రాపౌట్‌కు నివారణ

- ఇ.ఎల్.వి.భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్
- పాఠశాలల బలోపేతానికి రాజకీయాలకు అతీతంగా సహకరిస్తా
- గట్టుపల్ పీఎం శ్రీ పాఠశాల, నారాయణపురం మోడల్ స్కూళ్లకు
- రూ.60 లక్షల విలువైన బస్సులు బహుకరణ




**చౌటుప్పల్ జూన్ 22(జనం సాక్షి)**
గ్రామీణ ప్రాంత విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా చదువును మధ్యలో మానేసే పరిస్థితులు తగ్గుతాయని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ పేర్కొన్నారు.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాల జూనియర్ కళాశాలకు, గట్టుప్పల్ మండలంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ స్కూళ్లకు ఫౌండేషన్ తరపున రూ.60 లక్షల విలువైన 2 స్కూల్ బస్సులను బహుకరించారు. సోమవారం ప్రిన్సిపాల్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బస్సులను ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్‌కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన ఫౌండేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రస్తుతం మోడల్ పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థిని ఆంగ్లంలో చేసిన ప్రసంగాన్ని అమెరికన్ యాసను తలపించేలా ఉందని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు మరెందరో ఎదగాలని, వారికి అవసరమైన సౌకర్యాల కల్పనకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గట్టుప్పల్ పాఠశాల పరిధిలోని ఐదు గ్రామాల విద్యార్థులకు ఈ బస్సు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.పాఠశాల మొదటి సంవత్సరం బస్సు డ్రైవర్ జీతలను కూడా తమ ఫౌండేషన్ భరిస్తుందని తెలిపారు. భవిష్యతులో పీఎం శ్రీ పాఠశాలను ఇంటర్మీడియట్ వరకు విస్తరించేందుకు అవసరమైన అనుమతులు తీసుకురావాలని ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. అవసరమైతే మరిన్ని బస్సులు, ఇతర మౌలిక సదుపాయాలు కూడా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాజకీయాలకు అతీతంగా సహకరిస్తానని, విద్యార్థుల భవిష్యత్తు కోసం తన ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఇ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి పౌరుడు సైనికుడిగా మారాలి

## జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్క పౌరుడు ఒక సైనికుడిగా నిలబడి పోరాడాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాలలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ ఈగల్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ సోల్జర్ పౌరుల నమోదు ప్రక్రియను ఆయన ప్రారంభించారు.ప్రతి పౌరుడు, యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా పేరు నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు రవి, నరసింహ చారి, స్థానిక ఇన్స్పెక్టర్లతో కలిసి ఎస్పీ డ్రగ్స్ నిర్మూలన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ గంజాయి లాంటి ప్రమాదకరమైన డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని కోరారు.మన సమాజాన్ని, సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖతో ప్రజలు చేతులు కలపాలన్నారు.మాదకద్రవ్యాల వ్యతిరేక, రవాణా నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని కోరారు. సే నో టు డ్రగ్స్ సే ఎస్ టు లైఫ్ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, మత్తుకు దూరంగా ఉండి సంతోషకరమైన జీవితాన్ని గడుపుతూ, అందమైన కుటుంబాన్ని నిర్మించుకోవాలని సూచించారు.గంజాయి లాంటి మత్తుపదార్థాలకు అలవాటు పడిన వారిని సంస్కరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.దీని కోసం జిల్లా వ్యాప్తంగా గంజాయి సంబంధ కేసుల్లో ఉన్న యువకులకు కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సత్ప్రవర్తన కోసం జిల్లా కేంద్రంలో పునరావస కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగం,రవాణాకు సంబంధించిన సమాచారాన్ని 100, 112, 1908కు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు రవి, నరసింహ చారి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, ఎస్ఐ యాకూబ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం

**రామన్నపేట, జూన్ 22 (జనంసాక్షి):**
రామన్నపేటలో ఆదాని అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటు కాకుండా శాయశక్తుల కృషిచేసిన నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం చిత్రపటానికి సోమవారం సుభాష్ సెంటర్ లో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టణ కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాలుష్య కారకమైన అంబుజ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా రామన్నపేట, కొమ్మాయిగూడెం, సిరిపురం, వెల్లంకి, బోగారం, పెద్దకాపర్తి మండల ప్రజలు, అఖిలపక్షాలు చేసిన ప్రజా పోరాటానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అండాదండగా నిలబడి అంబుజ సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కాకుండా అడ్డుకున్నారని వారన్నారు. ఇప్పుడు రామన్నపేట ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని, మాకు ప్రధాన నాయకులు ఉన్నారని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్, గోదాస్ పృథ్వీరాజ్, పట్టణ అధ్యక్షులు ఎండి జమిరుద్దీన్,జెల్ల వెంకటేశం, మా?జీ ఎంపీటీసీ ఎండి రెహాన్, సాల్వేరు అశోక్, వనం చంద్రశేఖర్ , ఉప సర్పంచ్ మోటె రమేష్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకై అవగాహన సదస్సు

**సూర్యాపేట(జనంసాక్షి):**
అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక, అక్రమ రవాణా నిరోధక దినోత్సవం జూన్ 26న సందర్భంగా జిల్లా ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డు నందు గల జయ జూనియర్ కళాశాలలో సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పట్టణ సీఐ వెంకటయ్య హాజరై డ్రగ్స్ నిర్మూలన, గంజాయి నిర్మూలన పట్ల విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం జూన్ 26 సందర్భంగా మండల పరిధిలో వారం రోజులపాటు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.విద్యార్థి దశ నుంచే గంజాయి లాంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, జీవితాలను నాశనం చేసే వ్యసనాల బారిన పడకూడదని పిలుపునిచ్చారు.గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను వివరించారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడినా, విక్రయించినా , రవాణా చేసినా చట్టపరంగా ఎదురయ్యే కఠినమైన శిక్షలను హెచ్చరించారు.విద్యార్థులు చదువు, క్రీడలపైనే దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100, 112కు, తెలంగాణ రాష్ట్ర ఈగల్ పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ 1908కి సమాచారం అందించాలని సూచించారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడుతాయని తెలిపారు.మత్తుపదార్థాల రహిత సమాజ స్థాపనకు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో యాంటీ డ్రగ్ సోల్జర్ సెల్ఫీ స్టిక్ ను ఏర్పాటు చేయడం జరిగింది.విద్యార్థులు మేము సైతం మాదకద్రవ్యాల నిర్మూలనకు సైనికులుగా ఉంటామని సెల్ఫీ స్టిక్ వద్ద ఫోటోలు దిగి పేర్లు నమోదు చేసుకున్నారు.

# అక్షరాస్యత పెంపుకు MRPS గో-టు-విలేజ్ కార్యక్రమం, జులై 7న జెండా పండుగను ఆహ్వానం



**హాలియా జూన్ 22 జనంసాక్షి**
మాదిగ సామాజిక వర్గంలో అక్షరాస్యత పెంపొందించడం, డ్రాప్–ఆ?ట్‌లను తగ్గించడం మరియు విద్యా అవకాశాలను అందించేందుకు ఓఖీఖూ (మహా రెమాఒజుమోఔ? పీపుల్స్ స్ట్రక్చర్) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "గో–టు–విలేజ్" కార్యక్రమం జులై 5 వరకు తీవ్రంగా కొనసాగుతుంది అని ఓఖీఖూ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ తెలిపారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాల సమీక్షకు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఓఖీఖూ మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు హాలియా మండల కేంద్రంలో ఉపవేశించిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన్ నియోజకవర్గ ఇన్చార్జ్ పోలేని యాదయ్య మాదిగ అధినేతృత్వంలో సమావేశమయ్యారు.సమావేశంలో ముఖ్య అతిథిగా మాట్లాడిన ఇరిగి శ్రీశైలం మాదిగ అన్నారు: రేవంత్ రెడ్డి ప్రభుత్వ సమయంలో చేసిన ూఇఇఖఅ సర్వేలో అక్షరాస్యతలో తీవ్రంగా వెనుకబడిన వర్గంగా మాదిగలు గుర్తించబడ్డారా అని పేర్కొని, అందుకే ప్రతి గ్రామంలో చైతన్య సమావేశాలు నిర్వహించి అక్షరాస్యతను పెంపొందించాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సూచనలు ఇచ్చారని తెలిపారు. అదనంగా, ప్రస్తుతం తెలంగాణలో ూఅ వర్గీకరణ అమలులో ఉండటాన్ని ప్రేక్షక పెట్టుకోగా 9% రిజర్వేషన్ సదుపాయాలను మాదిగలు విద్యా, ఉద్యోగ అవకాశాల కోసం సద్వినియోగం చేయాలని పిలుపునిచ్చారు.ఇరిగి శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ ఆర్థిక పరమైన సమస్యలు, కుటుంబ సంక్షోభాల కారణంగా విద్య నుండి సెలవు తీసుకొస్తున్న యువతిని తిరిగి చదువులోకి తీసుకురావడం కోసం సమగ్ర మార్గనిర్దేశం అవసరం ఉందని, అత్యంత పేదరికంలో ఉన్న మాదిగలకు విద్యనే అభివృద్ధికే మార్గమని ఉద్ఘాటించారు. 30 ఏళ్లుగా పోరాటం చేసి సాధించిన వర్గీకరణ ఫలాల ద్వారా ఉపాధ్యాయంగా, ఉన్నత విద్యారంగంలో మరియు ప్రభుత్వ ఉద్యోగాల్లో ముందుకు రావాలని సభ్యులకు ప్రోత్సాహం ఇచ్చారు.అయితే ఓఖీఖూ ఉద్యమం మాదిగ జాతి ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలవాలని, ఆవిర్భావదినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో నూతన జెండాగడ్డి నిర్మాణం చేయించాలని సూచిస్తూ జులై 7 ను మాదిగ జాతి పండుగగా ఓఖీఖూ జెండా పండుగగా జరుపుకోవాలని కోరారు.సమావేశంలో రాష్ట్ర సమన్వయకర్త జానకిరామయ్య చౌదరి, జిల్లా కార్యదర్శి నిడమనూరు మండల ఇంచార్జీ తరి ఏడుకొండలు మాదిగ, తిరుమలగిరి మండల ఇంచార్జ్ ఏర్పుల వెంకటయ్య మాదిగ, ఓఖీఖూ త్రిపురారం మండల అధ్యక్షుడు కళ్యాణ్ మాదిగ, గుర్రంపోడు మండల అధ్యక్షుడు రమేష్ మాదిగ, అలాగే అనుబంధ మండల నాయకులు తక్కలపల్లి కోటేష్ మాదిగ, జాన్ వెస్లీ మాదిగ, వినోదు, శివ, సంతోష్, ఇద్దయ్య మాదిగల తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా కాసర్ల వెంకటేశ్వర్లు నియామకం



**కొండమల్లేపల్లి, జూన్ 22 (జనంసాక్షి):** కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులను పార్టీ అధిష్టానం ఎట్టకేలకు ఖరారు చే సింది. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీకి విధేయులుగా ఉన్న వారికి పదవులు కట్టబెట్టింది. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత పంపించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా కొండమల్లేపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ వీర విధేయుడు, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం కొండమల్లేపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన కాసర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో హేమాహేమిలు ఉన్నప్పటికీ నాపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజలందరూ అమితంగా ఆరాధించే ప్రజానేత ఎమ్మెల్యే బాలు నాయక్, మా గురువర్యులు మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పెద్దలకు ముఖ్యులకు ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ప్రజాప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా అందరికీ సహకరిస్తాన న్నారు. భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి విశేషంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.



## పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య.

**ఫ్రీ ప్రైమరీ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి**

**పి.ఏ.పల్లి,జూన్ 22(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ వ్యవస్థలో ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థుల కోసం చేపడుతున్న ఫ్రీ ప్రైమరీ పాఠశాలలోని సదుపాయాలు,వసతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు,సోమవారం నాడు మండల కేంద్రంలోని మండల మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణ రెడ్డి,మండల విద్యాధికారి దన్నే రాజు, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి గ్రామం లో ఇంటింటికి వెళ్లి విద్యా రంగ వ్యవస్థలో పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్నటువంటి సదుపాయాలు, మౌలిక వసతుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియ జేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లను సందర్శించి,పరిశీలించడంతోపాటు పాఠశాలలోని సమస్యల గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాసరావు ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ కట్టబోయిన వెంకటయ్య, ముత్తయ్య,వార్డు మెంబర్లు పోతెం చైతన్య శంకర్, గున్నె బోయిన శ్రీలత నగేష్,పోతెం భాగ్యమ్మ ప్రసాద్,కట్టెబోయిన ఎల్లేష్, రామస్వామి, రామచంద్రం, కోటి,నాగార్జున చారితదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధి కి అందరం సమిష్టిగా కృషి చేద్దాం

**చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్**

**కల్లూరు జూన్ 22(జనం సాక్షి)**

ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మున్సి పాలిటీ సమగ్ర అభివృద్ధికి పాలకవర్గం అధికారులు సిబ్బంది అంతా సమిష్టిగా కలసి కృషి చేద్దామని మున్సి పాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కల్లూరు మున్సిపాలిటీ పాలకవర్గం సాధారణ సమావేశం చైర్మన్ మోహన్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వార్డు అధికారులు ఎజెండా ప్రకారంగా వివిధ అంశాలపై సమావేశంలో వివరాలు వెల్లడించారు. తదుపరి సమావేశంలో పాలకవర్గం అభివృద్ధి కార్యక్రమా లకు సంబంధించి పలు అంశాలను చర్చించి తీర్మానిం చారు. ముఖ్యంగా పట్టణ పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, రోడ్ల అభివృద్ధి పనులు, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి మాట్లాడు తూ, కల్లూరు పట్టణ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారా నికి కౌన్సిల్ సభ్యులందరూ సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని కోరారు.



## యూరియా యాప్‌ను రద్దు చేయాలి

**రైతాంగ సమస్యలపై మాడుగులపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా**

**పెండింగ్, వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత**

**మాడుగులపల్లి, జూన్ 22(జనంసాక్షి):**

రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం మాడుగులపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం స్థానిక తహసీల్దార్ (ఎమ్మార్వో) కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి, మండల కార్యదర్శి దేవిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇబ్బందికరంగా మారిన యూరియా యాప్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు గతంలో పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా నిధులతో పాటు, ప్రస్తుత వానాకాలం సీజన్ రైతు భరోసాను కూడా వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు అర్హులైన ప్రతి రైతుకూ రూ. 2 లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో వర్తింపజేయాలని, ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన బోనస్ మొత్తాన్ని ఆలస్యం చేయ కుండా రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. సొసైటీల ద్వారా కాంప్లెక్స్ ఎరువులను ఎమ్మార్పీ ధరలకే రైతులకు అందజేయాలని, బహిరంగ మార్కెట్‌లో ఎరువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు వీటితో పాటు నిత్యం పెరుగుతున్న గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి సామాన్యులపై భారం తగ్గించాలని కోరారు రైతుల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే రానున్న రోజుల్లో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పోల్ రాజు, సీతారాం రెడ్డి, పలువురు రైతు ప్రతినిధులు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ బి.హరిసింగ్**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.హరిసింగ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ప్రజలు సమర్పించిన దరఖాస్తులకు ఆయా శాఖలు కచ్చితమైన సమాచారాన్ని సంబంధిత ఫార్మేట్ లో అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకు సంబందించి 61 దరఖాస్తులు, డిడబ్ల్యూఓకు 12, డీపీఓకు 6, డిఆర్డిఏకు 2, మిగిలిన 33 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 114 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, సిపిఓ కిషన్ నాయక్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఈఓ అశోక్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మాకోలు మల్లయ్య మరణం తీరని లోటు

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, జూన్ 22(జనంసాక్షి):**

మండలంలోని దంతూరు గ్రామానికి చెందిన జిల్లా యాదవ మహాసభ ఉపాధ్యక్షులు మాకోలు శ్రీనివాస్ తండ్రి మాకోలు మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన దశదినకర్మ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మాకోలు మల్లయ్య మరణం తీరని లోటని అన్నారు. గత 40 సంవత్సరాలుగా మండల, పట్టణ ప్రాంత ప్రజలకు పాలు సరఫరా చేస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొన్న వ్యక్తిగా మల్లయ్య పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. పాల వ్యాపారాన్ని ఉపాధిగా చేసుకుని నిజాయితీ, కష్టపడి పనిచేసే తత్వంతో ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, సర్పంచ్‌లు గోరుగంటి సువర్ణ రవీందర్, చుక్క శివశంకర్, మచ్చ శ్రీనివాస్, మండల నాయకులు మన్నె వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోదాస్ చిన్న ఈదయ్య, యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో ఘనంగా పీర్ల అగ్నిగుండం



**హుజూర్‌నగర్, జూన్ 22 (జనంసాక్షి):** పట్టణంలోని ఏడో షరగతిలో పీర్ల ముజావర్ షేక్ సైదా ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం పీర్ల అగ్నిగుండం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తరతరాలుగా హిందూ?ముస్లిం సౌభ్రాతృత్వానికి ప్రతీకగా జరుపుకునే పీర్ల పండుగను ఈ నెల 16వ తేదీ నుంచి 26వ తేదీ వరకు 11 రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నారు. పండుగలో భాగంగా మూడో షరగతిలో చందమామ పీరు, గౌడ సంఘం పీరు ఊరేగింపులు నిర్వహించారు. ఈ ఊరేగింపులో గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఐదో షరగతిలో పట్టణంలోని పీర్లను ఊరేగించారు. ఏడో షరగతిలో నిర్వహించిన అగ్నిగుండం కార్యక్రమంలో భక్తులు అగ్నిగుండంలో నడుస్తూ మొక్కులు చెల్లించుకుని, తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించారు. వారు పీర్ల గుండం చుట్టూ ప్రదక్షిణలు చేసి "అసైదుల్లా సైదులు" అంటూ అగ్నిగుండంలో నడిచి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్, పొనుగుపాటి శ్రీనివాస్, చందా నవీన్, విక్రమ్, ముత్తినేని వెంకటేశ్వర్లు, అబ్బిమాళ్ల కోటి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పి.ఏ.పల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గా నెర్మటి సత్యనారాయణ రెడ్డి

**- విధేయతకు "పట్టం" కట్టిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం**



**పి.ఏ.పల్లి,జూన్ 22(జనంసాక్షి ):** పి.ఏ.పల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గా అంగడిపేట గ్రామానికి చెందిన నెర్మటి సత్యనారాయణ రెడ్డి ని దేవరకొండ నియోజకవర్గం శాసన సభ్యులు బాలు నాయక్ సూచనల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం నాడు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.ఏ.పల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రయత్నిస్తానని ఆయన అన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి,దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.